కప్పగంతుల మల్లికార్జున శాస్త్రి

# అప  స్వరాలు

ఆఫీసు పోర్టికోలో బాలామణి కారు ఆగింది ఆఫీసులో రెడ్ సిగ్నల్ వెలిగింది. ఎక్కడివారక్కడే...గప్‌చిప్‌గా సాంబారు బుడ్డీ...

పై అంతస్తులో వున్న డైరెక్టర్ గదికి వెళ్లటానికి రెండు దారులున్నాయి వొకటి పోర్టికోలో నుంచి నేరుగా వెళ్లేది మరొకటి ఆఫీసంతా ప్రదక్షిణ చేసి వెళ్లేది.

బాలామణి తన స్టీల్ కేరియర్ తనే మోసుకొంటూ కారిడార్‌లో కూడా ఆఫీసు ప్రదక్షిణం చేస్తున్నది

"బౌల్డ్ గవాస్కర్ బౌల్డ్..."

అరుపు-గోల ట్రాన్సిస్టర్ పీక నొక్కబడింది

బాలామణి ముందుకు సాగిపోతూనే వుంది.

"యస్ డియర్, మాట్లాడలేదింకా. అదొట్టి శూర్పణఖ ఏమైనా నేను వెళ్లను డియర్. నిన్ను వదిలి నేనుండలేను ఊఁ..."

డిప్యూటీ డైరెక్టర్ సువర్ణకు ఆఫీసుకు రాగానే భర్తకు ఫోను చేయటం అలవాటు సువర్ణ భర్త పిదరు బాలామణి తర్వాత ఆఫీసులో సీనియర్ ఆఫీసర్ ఆమె

తన గదిలోకి వెళ్లివెళ్ళగానే ఫోను ఎత్తింది బాలామణి

అటు ఆఫీసులోనూ యిటు యింట్లోనూ కుమారి బాలామణి జీవితం వో క్లిష్టమైన పద బంధ ప్రహేళిక యాభై అయిదేళ్ల జీవితంలో ఆమె తీసుకొన్న అనేక నిర్ణయాలకు ఎవరికి తోచిన అర్థాన్ని వారు చెప్పుకోవచ్చు. సరైన అన్వయం కుదరదు.

పెళ్లిచేసుకోవాల్సిన వయసులో ఎవరెంత చెప్పినా ససేమిరా చేసుకోనని మొండికేసింది.

చిన్నతనం నుంచీ ఆమె స్వభావ సిద్ధంగా అంతర్ముఖి—ఇన్‌ట్రోవర్ట్, అన్నీ పరిశీలిస్తుంది. కాని పైకి తేలదు

తన కుటుంబంలో ఎందరికో వివాహాలు కావటం ఆమె చూచింది. అందుకు మధ్య తరగతి కుటుంబాల్లో పెద్దలు పడ్తున్న ఆరాటాలు, బాధలు ఆమెను కదిలించేసెయి

పెళ్లి చూపులు—ప్రశ్నలు...విఫలాలు కొన్నిసార్లు సఫలాలు...కట్న కానుకల బేరసారాలు... పెళ్లిళ్లలో మర్యాదలు...కొట్లాటలు ..అలకలు... అల్లుళ్లకు అల్గులు... పురుళ్లు... బాలసారెలు... భార్యాభర్తల మధ్య కొట్లాటలు...విడాకులు... పుట్టిళ్లకు పునరాగమనాలు...కోర్టులు...కేసులు

ఆ అనుభవాలు ఆమెకెన్నో గుణపాఠాలు నేర్పెయి

బాలామణి వంతు వచ్చింది-చివరికి, వరాన్వేషణ ఆరంభం...

"నేను పెళ్లిచేసుకోదల్చుకోలేదు"

"ఏం? ఎందుకుచేసుకోవు?"

"ఏం? ఎందుకుచేసుకోవాలి?"

"అది సహజం అందరూ చేసుకోటంలా"

"చేసుకొంటున్నారు, కానీ సహజంగా కాదు. సహజంగా. అందుకే జీవితాల్లో అన్నన్ని అపస్వరాలు..."

"సంసారమన్నాక చిన్న చిన్న సమస్యలు తప్పవు అంతమాత్రంచేత పెళ్లిచేసుకోననటం .. ఏం చోద్యం? పైగా ఆ భగవంతుడు ఎవరికెలాంటి జీవితం రాసిపెట్టేడో! నువ్వు బాధలు పడ్తావని రూలేమిటి?

"పడనన్న రూలుకూడా లేదుగా? నా మానాన నన్ను వదిలెయ్యకూడదు? మీకెందుకీ ఆరాటం? బాధ?

"నువ్వు చేసుకోకపోతే నీ చెల్లెళ్ల నెవరు చేసుకొంటారే! అంతా మమ్మల్ని ఏమంటారు? మన కుటుంబ పరువు...ఆలోచించవదూ?

అదీ విషయం. తన సుఖం కాదు వాళ్లకు ముఖ్యం. అదో సామాజిక కంపల్షన్, మొక్కుబడి !

"ఛీఛీ...ఏం పెళ్లిళ్లు? ఏమి సంసారాలు? ఏమి వ్యవస్థ?"

పెళ్లిని వాయిదా వేస్తూనే వచ్చింది. యీలోగా చదువు...ఉద్యోగ...సంపాదన...తండ్రి రిటైర్‌మెంట్...తమ్ముళ్ల చదువులు...చెల్లెళ్ల పెళ్లిళ్లు... కుటుంబ సమస్యలు...ఆఫీసులో ఛాలెంజస్...

ఆమె వివాహ సమస్య ఎన్నడో పాతబడిపోయింది యిప్పుడది సమస్యేకాదు.

"అమ్మా బాలా. యీడు మించిపోతోంది. పెళ్లి చేసుకోరాదూ?"

లాంఛనం మాటలు అవి.

"దూద్దాంలేనాన్నా. అయిన ఆలస్యం ఎలాగూ అయిందిగా? యిప్పుడిక తొందరేం?"

తల్లిదండ్రులు ఆమె చేతిమీదగుండా పోయారు.

ఏదో తృప్తి! మనిషిగా. కుటుంబ సభ్యురాలిగా తన పాత్ర తను నిర్వహించానన్న ఆనందం! ఒంటరితనం ఆమెను బాధించలేదు.

ఆమె ఆఫీసరయింది. డబ్బు బాగానే కూడబెడ్తోంది.

"బాలా. వొంటరిగా ఎలా వుంటావే! పెళ్లీడు దాటిపోయిందయె. పోనీ నా కొడుకును పెంచుకోరాదూ? సోదరుడి కొడుకు దత్తతకు పనికిరాడన్న రూలేం లేదులే"

పెద్దన్నతో ఆరంభమయిన ఆ జాడ్యం క్రమంగా దూరపు బంధువులక్కూడా విస్తరించింది. తనకి వొంటరితనం హాయిగా వుందని.

**సంవత్సరానికి ఆరునెలలు టూరు చేయాల్సిన బాధ్యత గల ఉద్యోగాలు వారివి. పురుషులతోసమానహక్కులు అంటూ స్త్రీలు ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. కానీ సమాన బాధ్యతలను స్వీకరించాల్సి వచ్చేసరికి......**

పెంచుకొనే ఆలోచన లేదని తెగేసి చెప్పింది. అయినా వారి ఆశ చావందే! నీతి బోధలు... ధర్మ మీమాంసలు... ఉపన్యాసాలు... నాటకాలు... ఏడ్పులు... వలలు...

ఛీఛీ...ఏం జనం? ఏం బంధువులు?

భౌతికపరమైన సుఖాలను మించి ఆలోచించలేరా? తన సుఖం... తృప్తి... ఛీ...వీరికి చెప్పటం దండుగ.

"నేను వొకర్ని ప్రేమించాను పెళ్లి చేసుకోబోతున్నాను" యాభయ్యోపడిలో ఆమె నిర్ణయాన్ని విని ముక్కున వేలేసుకొన్నారు జనం!

* * *

ఫోను రింగు అవుతే భర్తనుంచే ననుకొని ఎత్తింది సువర్ణ కాని డైరెక్టర్-బాలామణి!

కైకజెరి గేట్‌లో మీటింగుకు వెళ్ళి లేటుగా వస్తానందిగా? అప్పుడే వచ్చిందేం? అసలెప్పుడు వచ్చిందో? కొంపతీసి తను మధుతో ఫోనులో మాట్లాడుతుండగా...

కోపం...రోషం...అసూయ...

ఆమె ఫోనులో బాలామణి మాటల్ని వింటోంది కానీ మనసు...

ఆఫీసు విషయాల్లోనే కాదు- అన్ని విషయాల్లోనూ బాలామణికి యాంటీథీసిస్ సువర్ణ

సువర్ణ పెద్దమనిషి అయిన దగ్గరినుంచి 'పెళ్ళి పెళ్ళి' అని కలవరించేది. పెద్దవాళ్ళు ఆమె కోరికను తీర్చలేకపోవటంతో ఆమె పురుషులతో స్నేహాలు చేసింది. ఆ స్నేహాలు ఆమె పెళ్ళికి తోడ్పడలేదు కాని డైరెక్ట్‌గా ఆఫీసర్ కావటానికి ఉపయోగపడ్డాయి

అప్పటికే ఆ ఆఫీసులో ఆఫీసరయిన బాలామణితో స్నేహం చేసింది ముందు. కానీ ఆమె పురుషులపట్ల, వారితో స్నేహాలపట్ల, వారి కబుర్లపట్ల, పెళ్ళిపట్ల శ్రద్ధ చూపించేదికాదు ఎంతసేపూ...పని...పని...బోర్...



బాలామణికి సెక్స్ వాంఛే లేదని ప్రచారం చేసింది ప్రేమ, పెళ్ళి అని ఉపన్యాసాలిస్తూ వున్నటుండి మధుసూదన్‌ని పెళ్ళి చేసుకుంది

మధుసూదన్ లాయర్. రెండో పెళ్ళివాడు. అందగాడూ కాదు. పెద్ద ఆస్తి పాస్తులూ లేవు అయినా సువర్ణకు అతడిని గురించి గొప్పలు చెప్పుకోడానికి ఎక్కడ టయిమ్ చాలేదికాదు.

"మిస్ బాలామణిగారూ, మీరు నాకోసాయం చేయాలి. చేస్తారు తప్పదు. నాకు ఇన్‌స్పెక్షన్ పడింది. మీకు తెల్సుగా-మిస్టర్ మధు నేనులేనిదే వుండలేడండీ లౌమేరేజ్ కదా!'

అలాంటి అభ్యర్ధనలు బాలామణికి కొత్తకాదు

సంవత్సరానికి ఆరునెలలు టూరు చేయాల్సిన

బాధ్యతగల ఉద్యోగాలు వారివి.

పురుషులతో సమానహక్కులు అంటూ స్త్రీలు ఉద్యోగాలకు ఎగబడుతున్నారు కానీ పురుషులతో పాటు స మా న బాధ్యతలను స్వీకరించాల్సివచ్చే సరికి స్త్రీత్వాన్ని అడ్డం పెట్టుకుంటారేం ?

కొత్తగా పెళ్లయిందని, భర్త వదలి వుండ లేదని, గర్భవతి కావడం, పిల్లలు, వాళ్ల జ్వరాలు అత్తమామల సేవ... స్త్రీలు టూరుకు వెళ్లడానికి అన్ని సమస్యలే

"క్షమించండి సువర్ణగారూ డ్యూటీ యీజ్ డ్యూటీ మీ డ్యూటీని నన్ను చెయ్యమనటం భావ్యమా ?"

"అదేమిటండీ ? ఆ మాత్రం అడ్జెస్ట్ చేసుకోకపోతే ఎలా ? మీకూ టూర్లు అలవాటు. పైగా ఒంటరివారు ఎక్కడవుతేనేం ? కాగా టూర్లకు వెళితే టి ఎ డీ ఎలు వస్తాయిగదా ? లేదా ?"

బాలామణి మనసు కలుక్కుమంది. పెళ్ళికాని వారు. పెళ్ళయినవారి బదులుగా టూర్లకెళ్ళడం రూల్ అన్నట్లు మాట్లాడుతుందేం ?

బాలామణి మొండికేసింది సువర్ణ పూరుకో లేదు డైరెక్టరుకి తనబాధ చెప్పుకుంది. ఆయన దగర ఆమెకు చనువు జాస్తి

"మిసెస్ సువర్ణగారికి పాపం ఏవో బాధలున్నాయట మిస్ బాలామణిగారూ ఒక ఆఫీసులో వొకే కేడర్‌లో పనిచేస్తున్నారు ఆమాత్రం అడ్జస్ట్ చేసుకోకపోతే ఎలా మిసెస్ బాలామణి గారూ ?" డైరెక్టరు పిల్చి అన్నాడు

అదే పిటీ పురుషులు కూడా పెళ్ళయినవారి పట్ల జాలి చూపుతారు ఎక్కడలేని ఔదార్యం ప్రదర్శిస్తారు

"సర్ పెళ్లికాని స్త్రీలకు కుటుంబ బరువులు బాధ్యతలు వుండవనా మీ ఉద్దేశ్యం ? జెన్యూన్ కేసెస్‌లో అడ్జస్ట్ చేసుకొంటున్నానుగదా ? కానీ మన ఆఫీసులో కొందరికది రొటీన్ అయిపోయింది. వివాహమైన స్త్రీలు టూరులకు వెళ్ళకపోవటం తన హక్కు అయినట్లు భావిస్తున్నారు వివాహంకాని స్త్రీల విధిగా భావిస్తున్నారు యీ ఆచారం రూల్‌గా మారటం నాకిష్టంలేదు అంతగా గృహబాధ్యతలకి ప్రాధాన్యతనిచ్చే స్త్రీలు ఆఫీసులోనేవుండే మరో చిన్న పోస్టుకు డీవ వన్'ని కోరుకోవచ్చుగా ?"

యింత తెగేసి చెప్పినా సువర్ణలాంటి వారి ధోరణి మారనిదే బాలామణికి వారి స్థానంలో టూర్లు తప్పదే ?

విసిగిపోయిన బాలామణి వో రోజు ఆ ప్రకటన చేసింది

"నేనో వ్యక్తిని ప్రేమించాను. పెళ్లి చేసుకోబోతున్నాను."

రిటైర్ కాబోయే వయసులో పరిణయమా ?

* * *


ఆలోచనలోవుంటే సువర్ణ ఫోను ట్రేడిల్ చేసింది


యింతలో తనని బాలామణి రమ్మని పిల్చిన విషయం గుర్తుకొచ్చి లేచింది ఎంతైనా డైరెక్టర్ ఆమె !

ఆ మధ్య ఎప్పుడో పదవీ విరమణ వయసును యాభై అయిదు నుంచి యాభై ఎనిమిదికి పెంచారు లేకుంటే తాను డైరెక్టర్ అయ్యేది యీపాటికి

వట్టే

-మల్లిక్



## డిన్నర్, లంచ్

"రెండు మీల్స్ !" అన్నాడు భాస్కర్, సర్వర్‌తో

"లంచ్ కావాలంటే పదిరూపాయలు-డిన్నర్ కావాలంటే అయిదు రూపాయలు-మీ కేది కావాలి ?" అడిగాడు సర్వర్.

"డిన్నర్ అంటే రాత్రి కదా ! ఇప్పుడడుగుతావేం ?" చిరాగ్గా అన్నాడు భాస్కర్.

"డిన్నర్ అంటే రాత్రిమిగిలిపోయినవాటిని పెడ్తాం ! లంచ్ అంటే ఈ పూట వండినవాటిని పెడ్తాం" సర్వర్ చెప్పిన జవాబుకు అదిరిపోయారు భాస్కర్ దంపతులు-

-జూపిటర్ (హైదరాబాద్)

అయినా డైరెక్టర్ తాను ఎంత చెప్తే అంత కనుక ఆమె అంతగా విచారించలేదు డైరెక్టర్ ఆమధ్య ఏదో ప్రమాదంలో చనిపోయాడు ఆరునెలల కితం రిటైర్ కావాల్సిన బాలామణి డైరెక్టరు అయింది ఎంత ఘోరం ?

డైరెక్టరు కాగానే బాలామణి ఆఫీసులో పద్ధతులన్నింటినీ మార్చేసింది పంక్చువాలిటీ... క్రమశిక్షణ.. ప్రాంప్ట్ ఏక్షన్...

రూలు ప్రకారం ఎలాంటి వివక్షణల్ని చూపకుండా అందరిని ఇన్‌స్పెక్షన్‌లని వేసింది...నో ఎక్సెమ్షన్స్...నో అడ్జెస్ట్‌మెంట్స్...

ఆ ఆర్డర్ ప్రకారం సువర్ణ ఎల్లుండి టూర్‌కి వెళ్ళాలి

అమ్మో ! తను వెళ్తే యింకేమైనా వుందా ? మధు తన కొంప కూల్చేయడూ ? దగ్గర వుంటేనే యిలా వుంటే ?

"కమిన్ మిసెస్ సువర్ణా టెక్ యువర్ సీట్. వన్ మినిట్" అంటూ లేచి బాత్‌రూమ్‌లోకి వెళ్ళింది బాలామణి

పెళ్ళి చేసుకోనందుకు బాలామణి నిజంగా బాధ పడటం లేదా? నిండుకుండలా, అంత సీరియస్‌గా ఎలా వుండగలుగుతున్నదామె!

అప్పుడెప్పుడో ఆమె తాను పెళ్ళి చేసుకోంటానని ప్రకటిస్తే తనెంత హేళనగా మాట్లాడింది? కానీ ఆమె రిటైర్‌మెంట్ దగ్గరపడ్తున్నా ఆ వూసే ఎత్తలేదు ఆఫీసులో వారికి, బంధువులకీ ఎవరికీ ఆమె ధోరణి అర్థంకాలేదు

"ఏమిటే బాలా ? యిప్పుడు పెళ్లేమిటి? మేం



## దొరికిన 'మాట'

ఎప్పుడూ విపరీతంగా మాట్లాడేలత భర్త మీద కోపంవచ్చి అతడితో మాట్లాడటం మాని వేసింది.

ఆమె భర్త ఇల్లంతా తెగ వెదకడం మొదలు పెట్టాడు

కాసేపు భర్తని గమనించిన లత ఇక ఊరుకోలేక, "ఏమిటి వెతుకుతున్నారు!" అంది.

"అమ్మయ్య! దొరికింది! మా ఆవిడ 'మాట'కోసం వెతుకుతున్నాను!" చిలిపిగా అన్నాడు భర్త

-జూపిటర్ (హైదరాబాద్)

---

నలుగురిలో తలెత్తుకో తిరగాలని లేదా నీకు? అసలేమిటి నీ వుద్దేశ్యం" ఇంధువులు పొడిచారు

"మేడమ్ ఏకంగా రిటైర్‌మెంట్ దేనాడే మీ మేరేజ్ ఫంక్షన్‌ని ఏర్పాటు చేయమంటారా? ఖర్చుకల్సి వస్తుందిగా?"

ఏమి ఎగతాళి చేసింది తను? నవ్వినవాపచేనే వండిందా?

ఆమె డైరెక్టర్ అయింది ఆఫీసులో టెర్రర్ అందరికీ ఆమె.

ఇన్‌స్పెక్షన్ తప్పించుకోవాలంటే తనకున్న వొకే వొక్క ఆశ-ఆమే తన సాంసారిక జీవితాన్ని వున్నదున్నట్లుచెప్తే?

"ఏదో చెప్పాలన్నారు మిసెస్ సువర్ణా చెప్పండి"

"మేడమ్. మీపట్ల నేను మొదటినుంచి అనుచితంగానే ప్రవర్తించాను. వివాహం చేసుకొని నేనేమో పెద్ద సుఖపడిపోతున్నట్లు మిమ్మల్ని ఎగతాళి చేసేను. కానీ మేడమ్ మేము బహిరంగంగా ప్రదర్శించుకొనే ప్రేమంత వొట్టి బూటకం. నా భర్త నేనెన్నెన్నో గొప్పలు చెప్పుకొంటానే- ఆ మధు వొట్టి తిరుగుబోతు. తాగుబోతు డబ్బుకోసం నన్ను చేసుకొన్నాడు. నన్ను శారీరకంగా, మానసికంగా హింసించటం అతనికి సర్దా అయినా ఆ భర్తను నేను వదలలేను. నా బలహీనత తెల్సుకొని విడాకులిస్తానని బెదిరిస్తుంటాడు. నేను నాలుగు రోజులు వూళ్ళో లేకపోతే నన్ను అన్ని విధాలా అతను అన్యాయం చేస్తాడు మేడమ్. అతనికి కాపలా కుక్కనునేను. కరుస్తానని బెదిరిస్తూ అరుస్తుంటేనే మాదాంపత్యం యీ మాత్రంగానైనా సాగుతోంది అసలు విషయాన్ని మభ్యపెట్టుకొని యిన్నాళ్ళు అతిశయాలు ప్రదర్శించాను మేడమ్ కానీ నాకు సుఖం లేదు. లేకపోయినా నాకు సంసారం కావాలి నా సంసారాన్ని నిలబెట్టండి మేడమ్...

సువర్ణ తలమీద చెయ్యి పడింది వాత్సల్య హాసం అది!

"ఆల్ రైట్ మిసెస్ సువర్ణా. నా ప్రిన్సిపిల్ మీకు తెల్సు. మీ స్థానంలో మరొకరిని వెళ్ళమని నేను అడగను. కానీ మీ స్థానంలో నేనే ఇన్‌స్పెక్షన్‌కు వెళ్తాను. నా అబ్‌సెన్స్‌లో మీరు ఇన్‌ఛార్జ్ డైరెక్టర్‌గా వుంటారు ఓ.కే...?"

మే...డమ్..." మాటల్తో పాటు సువర్ణ మనసూ తడబడింది.

..........

..........

"రిటైర్‌మెంట్ ఏజ్‌ని యాభై ఎనిమిది నుంచి ఏభై అయిదుకు తగ్గించారు" రేడియోలో వార్త వినగానే సువర్ణ గుండెల్లో ఆనందం.

బాలామణి రిటైరవుతుంది. తను డైరెక్టర్ అవుతోంది.

కానీ తన రిటైర్‌మెంట్ కూడా మూడేళ్ళు ముందుకు జరిగినట్లేగదా? గుండె కృంగింది బాలామణి గుర్తుకొచ్చింది. జాలి-

"డ్యూటీ యీజ్ గాడ్" అనుకొనే వ్యక్తి ఒంటరి ఉద్యోగం తోడు కూడా పోతే ఎంత బాధ.

"ట్రింగ్...ట్రింగ్..."

బాలామణికి హార్ట్‌ఎటేక్, హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు

సువర్ణ వెళ్ళేసరికి ఇన్‌టెన్‌సివ్ కేర్ యూనిట్‌లో ఆమె ప్రాణంతో కుస్తీ బడ్తోంది. చూడాలంటే కాస్సేపు ఆగాలి

బాలామణి యిమ్మన్నదని ఎవరో వో కవరు యిచ్చి వెళ్ళారు ఆ కవరువిప్పి చదివేలోగా చూడటానికి పిలుపు వచ్చింది

రిటైర్‌మెంట్ వార్త క్రియేట్ చేసిన షాక్‌ను తట్టుకోలేకపోయిందని బాలామణిని చూస్తేనే తెలుస్తోంది.

"మేడమ్ ఐయామ్ సారీ మేడమ్. నాట్ ఫర్ యు బట్ ఫర్ ది గవర్నమెంట్. కానీ జీవితంలో మీరు వొంటరితనాన్ని, వొంటరితనాన్ని, ప్రలోభాలని, విమర్శల్ని, ధైర్యంగా ఎదుర్కొని జయించిన వారు మీకు యీ రిటైర్‌మెంట్ వొక లెక్కా? డోంట్‌వరీ..."

పేలవంగా నవ్వుతూ దగ్గరికి రమ్మని తలాడించింది బాలామణి

"హఠాత్తుగా రిటైరవుతే నా భర్తకు దూరమైపోతానని భయపడ్డాను సువర్ణా యిప్పుడు ఆ భయంలేదు ఎందుకంటే మృత్యువు నన్ను కౌగిలించుకొంటోంది

"మీరు...మీరు పెళ్ళి చేసుకొన్నారా?"

"ఊ ... ఎప్పుడో ... చిన్నతనంలో ...

---

భర్త

-ఎన్. రవిశంకర్

---



గాఢంగా ప్రేమించి..."

"మరి...మీరా మధ్య..."

"ఓ! అదా? రెండో వివాహం చేసుకోందా మనుకొన్నా, ఏర్పాట్లు కూడా చేశాను కానీ రిటైర్‌మెంట్ ఏజ్‌ని యాభై అయిదు నుంచి యాభై ఎనిమిదికి పెంచారు కదా అప్పుడు? విఫలమయింది. హఠాత్తుగా రిటైరవుతే నన్నిప్పుడెవరు చేసుకుంటారు చెప్పు?"

బాలామణికి షాక్‌తో పాటు మతి భ్రమణం కాలేదుగదా?

..........

బాలామణి అంత్యక్రియలు ముగిసేక ఆఫీసు కొచ్చిందిసువర్ణ. తల్చుకొంటే ఆమెకంతాచిత్రంగా వుంది. ఎంతలో ఎంత మార్పు?

ఆస్తిలో వొక్క పైసా బంధు వర్గానికి యివ్వలేదు బాలామణి మనసుపెట్టి, నిజాయితీతో, చిత్తశుద్ధితో పనిచేసే వారికి, వారి కుటుంబాల వారికి సహాయనిధి ట్రస్టు నేర్పాటుచేసి ఆస్తంతా ఆ ట్రస్టుకు యిచ్చేసింది. దాంతో బంధువర్గంలో పెద్ద గొడవ కర్మచేయలేదు.

"జీవితారంభంలో నేను పెళ్ళి చేసుకోనంటే నిందించారు జీవితాంతంలో చేసుకొంటానంటే నిందించారు రెండుసార్లు నన్నెవరూ అర్థంచేసుకోలేదు. ప్రేమించలేదు ఆస్తిని పంచి ప్రేమల్ని కొనుక్కోటం నాకిష్టం లేదు

ప్రేమ! పెళ్ళి!

బాలామణికి అసలు పెళ్ళయిందా? కాలేదా? కవరుచించి ఉత్తరం చదవసాగింది సువర్ణ

"సువర్ణా"

జీవితంలో వివాహం వో భాగమే కానీ అదే జీవన సర్వస్వం అనుకోకూడదు అలా అనుకొంటే జీవిత విలువల నెన్నింటినో విస్మరిస్తాం. పెళ్ళి నా జీవితంలో భాగం కూడాకాలేదు. అందువల్ల నేనేదో నష్టపోయానన్న భావనా నాకు కలుగలేదు. కానీ నా చుట్టు పక్కనున్న సమాజ సభ్యులు పెళ్ళి చేసుకోనందుకు నేను విచారపడేలా చేసేరు. అపస్వరాలు పాడేరు

అవును సువర్ణా. యాభై ఏళ్ళు దాటేక పెళ్ళి చేసుకోనందుకు నేను విచారించటం ఆరంభించాను. ఎందుకంటే.

పెళ్ళి చేసుకొని వున్నట్లయితే బంధువర్గం నా ఆస్తికోసం నక్కల్లా, డేగల్లా పొంచి వుండేవారు కాదు గదా? దత్తత దత్తత అంటూ నా ప్రాణం తీసేవారు కారు కదా?

ఆఫీసులో మాత్రం? నాకు రెండు రకాల హోదాలు లభించినవిగదా? గృహిణిగా ప్రత్యేక సదుపాయాలు లభ్యమయ్యేవి. బాధ్యతలు తప్పించుకోటానికి రకరకాల సాకులు చిక్కేవి

అందుకే వొకానొక సందర్భంలో పెళ్ళి చేసుకోబోతున్నానని ప్రకటించాను. కానీ సువర్ణా, మనిషిని మనిషి ప్రేమించటం, పెళ్ళి చేసుకోటం సహజమేకాని అందులో ఔన్నత్యం ఏముంది?

అదే-మనిషి, వో ధర్మాన్ని, సిద్ధాంతాన్ని, క్రమబద్ధమైన జీవితాన్ని ప్రేమించటం, పెళ్ళి చేసుకొన్నట్లు దానికి అంటుకుపోవటం పవిత్రబంధంగా దాన్ని భావించటం...తప్పా?

నేను నా విధి నిర్వహణను ప్రేమించాను. పెళ్ళి చేసుకొన్నాను. ఉద్యోగం, సేవ...నేను కట్టిన పవిత్ర మంగళ సూత్రంలో దారాలు

నా సంసారం నిలవటానికి నీ సహాయం అవసరం. దయచేసి నన్నర్థం చేసుకొని నాతో సహకరించవూ?

బాలామణి హార్ట్‌స్ట్రోక్‌కు ముందు రాసిన ఉత్తరం అది.

సువర్ణ కన్నుల వెంట రెండు అశ్రుబిందువులు రాలేయి ఆనంద. దుఃఖాల సమ్మిశ్రమం?

"తప్పక సహకరిస్తాను మేడమ్. నా కళ్ళు తెరిపించారు మీరు. అందుకే మీ అడుగుజాడల్లో నేను యీ క్షణంలోనే రెండో వివాహం చేసుకొంటున్నాను"

మనసులో మెదలిన ఆ భావనే సువర్ణకు వెయ్యేనుగుల బలాన్నిచ్చింది.

*



## అభినందన

మంత్రి పదవి పోయిన సంవత్సరంతర్వాత వినాయకరావుకు ఒకే రోజున లెక్కలేనన్ని అభినందన సందేశాలు వచ్చాయి.

ఆశ్చర్యపోయిన వినాయకరావు...వాటిని ఓపిగ్గా చదివాడు. వాటి సారాంశం ఇది. "సంవత్సరం పాటు మీరు పదవికి దూరంగా ఉండగలిగినందుకు అభినందనలు ఇలాగే మీ జీవిత కాలమంతా ఉండగల్గితే ప్రజలు ధన్యులవుతారు"

-జూపిటర్, హైద్రాబాద్

మొగుడే కావాలా ?
మొగుడే కావాలా ?
మొగుడే కావాలా ?
మొగుడే కావాలా?
"చదువుకోసం, నా అవసరాల కోసం నా శీలాన్ని పోగొట్టుకున్నాను. అందుకు నేను బాధ పడ్డంలేదు. కారణం, మెడ కట్టుకొని కూర్చున్నా ఏ పెళ్ళికొడుకూ నా కోసం జేవర్స్‌గా రాడు–అవంతి."
మొగుడే కావాలా?
ఆంధ్రా హెరాల్డ్‌రాబిన్స్ సరికొత్త పంథా
డాషింగ్ సీరియల్ అతిత్వరలో